RNI No : TELTEL/2022/85167

# పద్మక్రాంతి


(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

సంపుటి : 03 | సంచిక : 136 | రంగారెడ్డి | ఎడిటర్ : గంజి వెంకటేశ్ | సోమవారం , మే 05 , 2025 | పేజీలు : 8 | వెల: 3 రూ

Volume: 03 | Issue :136 | Rangareddy | Editor: Ganji Venkatesh | Monday, May 05, 2025 | Pages:8 | Price: 3/-

## నేడు తెలంగాణకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ.

హైదరాబాద్, (పద్మక్రాంతి ప్రతినిధి):



ఉదయం 9 గంటలకు నాగ్ పూర్ ఎయిర్ పోర్టు నుంచి హెలికాప్టర్‌లో సిర్పూర్ కాగజ్ నగర్‌కు చేరుకోనున్నారు. ఉదయం 10.15కి కాగజ్ నగర్ చేరుకోనున్న గడ్కరీ.. 10.30 నుంచి 11.30 వరకు జాతీయ రహదారుల ప్రారంభోత్సవం,శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 11.45 కు కాగజ్ నగర్ నుంచి కన్హా శాంతివనం పయనం కానున్నారు. మధ్యాహ్నం 1 గంట నుంచి 3.30 వరకు కన్హా శాంతి వనం సందర్శించనున్నారు. సాయంత్రం 4 గంటలకు బీహెచ్ఈఎల్ ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవం చేయనున్నారు.సాయంత్రం 5 గంటలకు అంబర్ పేట ఫ్లై ఓవర్ విజిట్ అండ్ ప్రారంభోత్సవం చేయనున్నారు. సాయంత్రం 6 గంటలకు అంబర్ పేట్ గ్రౌండ్‌లో సభలో పాల్గొన్ని.. పలు ప్రాజెక్టులకు వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు.

# మావోయిస్టులతో మాటల్లేవు....
# మాట్లాడుకోవడాల్లేవ్.



- చర్చల ప్రసక్తే లేదు...తుపాకీ వీడాల్సిందే.
- నక్సల్స్ లొంగిపోవాల్సిందే. వైఖరి మార్చుకోవాల్సిందే.
- మావోయిస్టులను నిషేధించిందే కాంగ్రెస్ పాలకులు.
- తుపాకీతో కాల్చి చంపుతుంటే సామాజిక కోణంతో ఎట్లా చూడాలి.
- రేవంత్ రెడ్డి సర్కార్ కు మావోయిస్టులపై నిషేధం ఎత్తివేసే దమ్ముందా?
- కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ సహా ఎంతో మంది నాయకులను మందు పాతరలు పెట్టి చంపినోళ్లు నక్సల్స్.
- గిరిజనులను కాల్చి చంపి ఎన్నో కుటుంబాలకు మానసిక క్షోభ మిగిల్చినోళ్లు మావోయిస్టులు.
- కరీంనగర్ లోని కొత్తపల్లిలో హనుమాన్ విగ్రహాన్ని ఆవిష్కరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్.
- కొత్తపల్లిలో బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు.

హైదరాబాద్, మే 4 (పద్మక్రాంతి ప్రతినిధి):


"మావోయిస్టులతో మాటల్లేవు... మాట్లాడుకోవడాల్లేవ్. నిషేధిత సంస్థతో చర్చల ప్రసక్తే లేదు... వాళ్లు తుపాకీ వీడాల్సిందే. పోలీసులకు లొంగిపోవాల్సిందే. వాళ్ల ప్రవర్తన మార్చుకోవాల్సిందే."అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. కరీంనగర్ లోని కొత్తపల్లిలో ఆదివారం ఉదయం హనుమాన్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మీడియాతో మాట్లాడారు...మావోయిస్టు సమస్యను సామాజిక కోణంతో చూడాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆపరేషన్ కగార్ ను ఆపాలంటూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. "తుపాకులు చేతపట్టి అమాయక ప్రజలను, గిరిజనులను కాల్చి చంపడాన్ని సామాజిక కోణంతో చూడాలనడం ఏం పద్ధతి. బాంబులు (క్లైమోర్ మైన్స్) అమర్చి



పోలీసులను తునాతునలు చేసి చంపుతుంటే సామాజిక కోణంతో చూడాలా? అసలు మావోయిస్టులపై నిషేధం విధించిందే కాంగ్రెస్ పాలకులు కదా? ఇప్పుడు సామాజిక కోణం, చర్చలంటూ సన్నాయి నొక్కులు నొక్కడమేంది? ఎంతో మంది ప్రజలను, గిరిజనులను, పోలీసులను కాల్చి చంపినప్పుడు మీకు ఈ విషయం గుర్తుకు రాలేదా?"అని ప్రశ్నించారు. రాష్ట్రంలో మావోయిస్టులపై విధించిన నిషేధాన్ని ఎత్తివేసే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందా? అని సవాల్ విసిరారు. ఆపరేషన్ కగార్ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు విడ్డూరం. నక్సల్స్ సమస్యను సామాజిక కోణంతో చూస్తున్నామని చెప్పడమేంది? ఇదెక్కడి పద్దతి? మావోయిస్టుల చేతిలో తుపాకులున్నాయి. గిరిజనులను, అమాయకులను కాల్చి చంపుతున్నారు. బాంబులు పెట్టి పోలీసులను చంపుతున్నారు. ఇంత జరుగుతుంటే సామాజిక కోణంతో చూడాలని చెప్పడమేంది? కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలే కదా మావోయిస్టులను నిషేధించింది. కానీ ఇప్పుడు మళ్లీ ఆ కాంగ్రెస్ నాయకులే నక్సల్స్ తో చర్చలు జరపాలని చెప్పడం వాళ్ల ద్వంద్వ నీతికి నిదర్శనం కాదా? "అసలు ఇక్కడ మావోయిస్టులపై నిషేధం ఉంది కదా? నిషేధం విధించింది ఇక్కడి పాలకులే కదా. మరి మావోయిస్టులపై నిషేదం తొలగించే దమ్ము రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా? సమాధానం చెప్పాలి. నిషేధం తొలగించకుండా, తుపాకీతో పట్టుకుని అమాయకులను కాల్చి చంపుతున్నోళ్లతోని చర్చలేంది? గిరిజనుల చేతిలో తుపాకులుండవ్ కదా? వాళ్లు ఎవరినీ చంపరు. వాళ్లు మనుషులను చంపడానికి బాంబులు పెట్టరు. అవన్నీ చేసేది మావోయిస్టులే. ఆ నిషేధిత సంస్థతో ప్రభుత్వం ఎట్లా చర్చలు జరుపుతుందని ప్రశ్నించారు.

### నక్సల్స్ ఎంతో మంది ప్రాణాలు తీశారు: బండి

మహాముత్తారంలో ఎస్ఐ భార్య శ్రీమంతం చేసుకునే సమయంలో బాంబులు పెట్టి నక్సల్స్ ఆ ఎస్ఐని చంపేశారు. అప్పుడే కానిస్టేబుల్ ను చంపేశారు. దూరదర్శన్ జర్నలిస్టును చంపేశారు. బీజేపీ నాయకులు సామ జగన్మోహన్ రెడ్డి, మధుసూదన్ గౌడ్, రామన్నగోపన్నలను చంపేశారు. అంతెందుకు మీ కాంగ్రెస్ నాయకులను ఎంతో మంది చంపేశారు. శ్రీపాదరావు వంటి అజాత శత్రువును కూడా నక్సల్స్ చంపేశారు. కేసీఆర్ టీడీపీలో ఉండగా ఆ పార్టీ నాయకులను ఎంతోమందిని చంపేశారు. అప్పుడెందుకు మీరు మాట్లాడలేదు. బాంబులు అమర్చి పోలీసులను తునాతునకలు చేసి నక్సల్స్ చంపుతుంటే రేవంత్ రెడ్డి, కేసీఆర్ సమర్ధిస్తారా?... గిరిజనులను, అమాయక ప్రజలను ఇన్ ఫార్మర్ల పేరుతో కాల్చి



చంపుతుంటే సమర్ధిస్తారా? సమాధానం చెప్పాలి. మేం మాత్రం చర్చలు జరిపే ప్రసక్తే లేదు. తుపాకీ వీడాల్సిందే. పోలీసులకు లొంగిపోవాల్సిందే. వారి వైఖరి మారాల్సిందే. వాళ్లతో చర్చలు జరిపే సందర్భమే రాదు.

# లోయలో పడ్డ ఆర్మీ వాహనం.
## ముగ్గురు జవాన్లు మృతి.



హైదరాబాద్, మే 4 (పద్మక్రాంతి ప్రతినిధి):

జమ్మూ కాశ్మీర్‌లోని రాంభన్ జిల్లాలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఆర్మీ జవానులతో వెళ్తున్న ఆర్మీ వాహనం 700 అడుగుల లోయలో పడిపోయింది. ఈఘటనలో ముగ్గురు జవాన్లు అక్కడి కక్కడే మృతి చెందారు. పలువురు జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న ఆర్మీ అధికారులు హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.దాదాపు 700 అడుగుల లోయలో ఈ ఆర్మీ వాహనం పడిపోయింది. జమ్మూ నుంచి శ్రీనగర్‌కు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుందని ఆర్మీ ఉన్నతాధికారులు వెల్లడించారు. ఇక ఘటనాస్థలిలో సహాయక చర్యలు కొనసాగుతోన్నాయి. ఈసహాయక చర్యల్లో ఆర్మీ అధికారులు, కాశ్మీర్ పోలీసులు, స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్‌తోపాటు స్థానిక వాలంటీర్లు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే అత్యధిక ఫ్లోరైడ్ ఉన్న ప్రాంతం మునుగోడు.

## ఇరిగేషన్ కు అత్యధిక నిధులు కేటాయించి న్యాయం చేయాలి.

### మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.



నల్గొండ జిల్లా, (పద్మక్రాంతి ప్రతినిధి):

ప్రపంచంలోనే అత్యధిక ఫ్లోరైడ్ ఉన్న ప్రాంతం మునుగోడు అని, ఇరిగేషన్ కు అత్యధిక నిధులు కేటాయించి న్యాయం చేయాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కోరారు. మిర్యాలగూడ పట్టణం ఎస్వీ కన్వెన్షన్ హాల్లో ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో నియోజకవర్గాల వారిగా సాగునీటి ప్రాజెక్టుల పనుల పురోగతిపై జరిగిన సమీక్ష సమావేశంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా ఉమ్మడి నల్గొండ జిల్లా లో నీటి పారుదల ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయని పేర్కొన్నారు. పాలమూరు



రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా డిండి ఎత్తిపోతల పథకంలో మునుగోడు దేవరకొండ నియోజకవర్గంలోని మూడున్నర లక్షల ఆయకట్టుకు నీరు ఇచ్చే ప్రాజెక్టులకు గత ప్రభుత్వాలు ఎక్కడినుండి నీటి తీసుకురావాలనేది నిర్ణయించలేదన్నారు.

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏదుల రిజర్వాయర్ నుండి డైరెక్ట్ గా నీటిని తీసుకునే విధంగా నిధులు మంజూరు చేసి టెండర్లను పిలిచి పనులను మొదలుపెట్టినందుకు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు.

మునుగోడు నియోజకవర్గంలోని నారాయణపూర్ చౌటుప్పల్ మండలాలకు నీటి లభ్యత వనరులు లేవన్నారు. నారాయణపూర్ చౌటుప్పల్ మండలాలకు శివన్నగూడెం రిజర్వాయర్ నుండి ఎత్తిపోతల పథకం ద్వారా నీరివ్వాలని కోరారు. బ్రాహ్మణవెళ్ళేంల ప్రాజెక్టు ద్వారా మునుగోడు మండలంలోని కిస్టాపురం వరకు లెఫ్ట్ మెయిన్ కెనాల్ ని విస్తరించి మునుగోడు మండలంలోని అన్ని చెరువులను నింపే విధంగా నీటిని అందించాలని తెలిపారు.

మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 501 ట్యాంకులు ఉన్నాయి, ఆ గొలుసుగట్టు చెరువులకు ఫీడర్ చానల్స్ సరిగా లేవు, చెరువుల్లో పూడిక నిండిపోయింది. 111 రోడ్లు కేటాయించి మునుగోడు నియోజకవర్గంలో ఉన్న చెరువులను పునరుద్ధరించాలని తెలిపారు. ఈ ప్రాంతం పై ప్రత్యేక శ్రద్ధ చూపించి ఎక్కువ నిధులు కేటాయించి మునుగోడు నియోజకవర్గానికి న్యాయం చేయాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని అయన కోరారు.

# వైద్యశాఖ నిర్లక్ష్యం .... నవజాత శిశువు మృతి.

- విధులకు రాని డ్యూటీ డాక్టర్ ఎక్కడా...!
- 24 గంటల ఆసుపత్రి... ఒక్కడే డాక్టరు.
- వైద్యులు లేకనే ఇలాంటి ఘటనలు.
- అదనంగా డాక్టర్ అవసరం ఉన్నా పట్టించుకోని డీఎంహెచ్ వో.
- నవజాత శిశువు మృతిపై కలెక్టర్ స్పందించాలి.
- డీఎంహెచ్వో ను సస్పెండ్ చేయాలని రోగుల డిమాండ్.




పద్మక్రాంతి, యాదాద్రి భువనగిరి:

తెలంగాణ ప్రభుత్వం సర్కారు ఆసుపత్రులలో పేదల వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి చర్యలు తీసుకుంటుంది. కానీ క్షేత్ర స్థాయిలో జిల్లా అధికారులు ఆసుపత్రులకు అవసరమైన అత్యవసర వైద్య సిబ్బంది ఏర్పాటు చికిత్సపై నిర్లక్ష్యం వహిస్తూ ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పేదలకు వైద్యం అందడం లేదని తెలుస్తోంది. ప్రయివేటు ఆసుపత్రుల వారు ఇచ్చే తాయిలాలకు అలవాటు పడిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సర్కారు ఆసుపత్రులకు కావాల్సిన వైద్యులు, సిబ్బంది, మౌలిక సదుపాయాల ను గాలికి వదిలేసింది.తీరా ప్రజల ప్రాణాలు గాలిలో కలిసి పోయాక తేరుకొని మొక్కుబడి విచారణలను చేసి చర్యలు తీసుకోకుండా బాదితులను మోసం చేస్తుంది. తాజాగా యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు- సిబ్బంది నిర్లక్ష్యంతో నవజాత శిశువు మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన ఇంజ భవాని ప్రసవ వేదన పడటంతో భర్త రాజు మార్చి 30 న ఉదయం 11 గంటలకు రాజాపేట పీహెచ్సీ కి తీసుకొచ్చారు. కానీ ఆసమయంలో డ్యూటీ డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో కింది స్థాయి వైద్య సిబ్బంది గర్భిణీకి కాన్పు చేయడానికి సాయంత్రం 4 గంటల వరకు ప్రయత్నం చేసారు. పేషెంటుకు మొదటి కాన్పు కావడం, సరైన వైద్య సిబ్బంది, సౌకర్యాలు లేకపోవడంతో రాత్రి 9 గంటల వరకు స్తబ్దుగా ఉండి అంబులెన్స్ కు సమాచారం ఇచ్చారు. ఆసుపత్రి సిబ్బందే అంబులెన్స్ ను రప్పించడం భువనగిరి ఏరియా ఆసుపత్రికి వెళ్లాలని తెలుపడంతో పేషెంట్ భందువులు అవాక్కయ్యారు. కాన్పు చేస్తున్నామని ఉదయం 11 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వెయిట్ చేయించి ఎవ్వరికి తెలియకుండా ఆలస్యంగా పంపారు. భువనగిరి ఏరియా ఆసుపత్రికి వెళ్లగానే అక్కడి డ్యూటీ డాక్టర్లు పేషెంట్ ను కాన్పు చేయడంతో నవజాత శిశువు మృతి చెందింది. అక్కడ చికిత్స అందించిన వైద్యులు నవజాత శిశువు మృతికి కారణం ఆలస్యంగా రావడమేనని, ఇంత ఆలస్యం ఏమిటని పేషెంట్ బందువులపై ఆగ్రహం చేసారు. దీంతో తాము ఉదయాన్నే రాజాపేట పీహెచ్సీకి వెళ్లామని అక్కడ వారే ఆలస్యం చేసారని తెలిపారు. శిశువు మృతికి రాజాపేట వైద్యులు, సిబ్బంది కారణమని తమకు జరిగిన అన్యాయం మరొకకరికి జరుగకుండా విషయంపై కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని పేషెంట్ బందువులు చెప్పారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

చెంగిచెర్ల "పిస్తాహౌస్" హోటల్ కు

# పార్కింగ్ కష్టాలు

- పార్కింగ్ లేకుండానే జేపీ కాంప్లెక్స్ లో "ఓయో హోటల్"నిర్వహణ
- మున్సిపల్ అధికారులకు కాలనీవాసుల ఫిర్యాదు




**మేడిపల్లి,పద్మక్రాంతి:**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ రెండో డివిజన్ పరిధిలోని బృందావన కాలనీలో జేపీ కాంప్లెక్స్ లో నిర్వహిస్తున్న "ఓయో" హోటల్,త్వరలో ప్రారంభానికి సిద్ధమైన "పిస్తా హౌస్" హోటల్ కు సరైన పార్కింగ్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు.సదరు జేపీ కాంప్లెక్స్ యాజమాన్యం సెల్లార్ను సైతం వాణిజ్య అవసరాలకు వినియోగించడంతో కాలనీ రోడ్డులో ఏదేచ్ఛగా పార్కింగ్ చేస్తున్నారని, యాజమాన్యం సరైన పార్కింగ్ వసతులు కల్పించి కాలనీవాసులకు ఇబ్బందులు లేకుండా చూడాలని లేనిపక్షంలో జేపీ కాంప్లెక్స్ పర్మిషన్లు రద్దు చేయాలని కాలనీ అసోసియేషన్ సభ్యులు కాలనీవాసులు మున్సిపల్ అధికారులను డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బృందావని కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రవీణ్,ప్రధాన కార్యదర్శి మహేష్, కోశాధికారి రాకేష్,ఉపాధ్యక్షులు గోపి,సంతోష్ అసోసియేషన్ సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## " ఫ్రీ విలేజ్ కాలనీ"లో పర్యటించిన బింగి జంగయ్య యాదవ్

డ్రైనేజీలు పొంగకుండా ప్రత్యేక చర్యలు...
మున్సిపల్ అధికారులకు బింగి జంగయ్య యాదవ్ విజ్ఞప్తి





**మేడిపల్లి,పద్మక్రాంతి:**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ పరిధిలోని ఫ్రీ విలేజ్ కాలనీలో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పొంగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ కాలనీలో పర్యటించి,ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బింగి జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ఫ్రీ విలేజ్ కాలనీ వాసులో పడుతున్న ఇబ్బందులకు త్వరలోనే పరిష్కారం చూపుతామని, రాబోయే వర్షాకాలం దృష్ట్యా డ్రైనేజీలు పొంగకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, కాలనీలో మిగిలిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేశానని అన్నారు.త్వరలోనే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం ఇవ్వడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు దాతల సహాయం



**పాపన్నపేట. మే. 4 (పద్మక్రాంతి)**

నార్సింగ్ గ్రామంలో నిన్న జరిగిన దురదృష్టకర సంఘటనలో భాగంగా బోడ యాదయ్య అనే వ్యవసాయ కూలి జీవితం మీద విరక్తితో ఉరివేసుకొని చనిపోవడం జరిగింది ఈ సంఘటనలో భాగంగా వారి కుటుంబంలో నిషాయ ఛాయలు అలుముకున్నాయి ,కావున నేడు వారి అంతక్రియలకు గ్రామంలోని దాతల నేతృత్వంలో వారి అంతక్రియలకు తోచిన సహాయంతో గ్రామంలోని నాయకులు యువకులు కలిసి వారికి అంత్యక్రియల నిమిత్తం పోగుచేసిన మొత్తం డబ్బులు 6,700 రూపాయలను వారి కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా రైస్ మిల్ ఓనర్ నరేందర్ రెడ్డి కూడా తన వంతు సహాయంగా రూపాయలు 5000 ను ఊరటి నగేష్ తో పంపించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నారాయణ గౌడ్, గజేంద్రుల నర్సింలు, శ్రీరామ్ సత్యం, శ్రీరామ్ కుమార్, యాదగిరి గౌడ్ , ఊరటి నగేష్ మాజీ ఎంపిటిసి నరసింహులు, చాకలి నర్సింలు,ఊరటి అశోక్ మొదలగు దాతలు పాల్గొన్నారు.



# అభివృద్ధి పథంలో బోడుప్పల్ "15వ,డివిజన్"

- బాలాజీ నగర్- బొల్లిగూడెం నూతన సిసి రోడ్డు పనులు ప్రారంభం
- సుమారు 35లక్షల నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభం
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న కొత్త దుర్గమ్మ పాండు గౌడ్,కొత్త కిషోర్ గౌడ్

**మేడిపల్లి,పద్మక్రాంతి:**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ అభివృద్ధిలో దూసుకుపోతుంది.డివిజన్ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ - బొల్లిగూడెం ప్రధాన రహదారి నూతన సిసి రోడ్డు పనులు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా 15వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ పాండు గౌడ్,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ పాల్గొని పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా కొత్తదుర్గమ్మ పాండు గౌడ్ మాట్లాడుతూ పదవితో సంబంధం లేకుండా ప్రజల సంక్షేమం,డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని సుమారు 35 లక్షల నిధులతో బాలాజీ నగర్-బొల్లిగూడెం నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభించామని,అతి త్వరలో పనులు పూర్తి పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,కాలనీవాసులు,మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కులమతాల పేరుతో దాడులు చేసేవారు టెర్రరిస్టుల కన్నా ప్రమాదం..!

- బోడుప్పల్లో 324వ వారం అంబేద్కర్ కు జ్ఞానమాల
- సిద్దిపేటలో దళితుడి పై దాడి దురదృష్టకరం
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, నత్తి మైసయ్య

**మేడిపల్లి,పద్మక్రాంతి:**



బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 324వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ సుమారు 80 ఏళ్ల స్వతంత్ర భారతంలో ప్రతిరోజు దళితులపై దాడులు జరుగుతూనే ఉన్నాయని,ఒకవైపు హిందువులంతా ఒక్కటే అని డాంబికాలు కొడుతూ సిద్దిపేట జిల్లా,చేర్యాల మండలం లో ఒక్క దళిత యువకుడు ఆంజనేయ స్వామి గుడిలో లోకి వచ్చాడని ఆ యువకుడిని విచక్షణహితంగా బట్టలు తీసి కొట్టడం దురదృష్టకరమని, యువకుడు దళితుడిగా పుట్టడమే అతని శాపమా..? లేక భారతీయుడుగా పుట్టడం అతని నేరమా? అని నత్తి మైసయ్య సూటిగా ప్రభుత్వాలను ప్రశ్నించాడు.ఒకవైపు పాకిస్తాన్ టెర్రరిజం పేరుతో భారతీయులను చంపుతుంటే, మరోపక్క దళితులనే కారణంతో ఎంతోమంది అమాయకులను బలి చేస్తున్నారని, సిద్దిపేటలోని దళితుడిపై దాడిని తీవ్రంగా ఖండిస్తూ కులం, మతం పేరుతో దాడులు చేసేవారు టెర్రరిస్టుల కన్నా ప్రమాదకరమని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకొని నిందితులను కఠినంగా శిక్షించాలని నత్తి మైసయ్య డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భూపతి రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య,రాపోలు శ్రీరాములు,గరుగుల యాకయ్య,చిల్ల అంజయ్య,యేసురాజు,గుర్రం రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప జాతరకు పోటెత్తిన భక్తజనం.

- ఎస్ బి పల్లిలో ఘనంగా బోనాల ఊరేగింపు.
- ఎస్బి పల్లిలో బీరప్ప స్వామి జాతరకు భక్త జనం పోటెత్తారు.
- బీరప్ప దేవాలయ కమిటీ అధ్యక్షులు ఎమ్మే సత్యనారాయణ ఆధ్వర్యంలో



**కొత్తూరు, మే 4 ( పద్మక్రాంతి ప్రతినిధి ):**



ఉత్సవాలు గత వారం రోజులుగా అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మహిళలు బోనాలతో భారీ ర్యాలీగా బయలుదేరి బీరప్ప కామరాతి దేవి ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆధ్యాత్మిక శోభతో నిండిపోయిన ఈ వేడుకకు జిల్లా నలుమూలల నుంచే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి కూడా వేలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదు. స్థానిక ప్రజలు భక్తులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తూ తమ ఆతిథ్యాన్ని చాటుకుంటున్నారు. గ్రామంలో ఎక్కడ చూసినా భక్తుల సందడితో కోలాహలంగా ఉంది. బీరప్ప స్వామి నామస్మరణతో పరిసరాలు మారుమోగుతున్నాయి. సోమవారం బలి కార్యక్రమం ఉన్నందున ఈ జాతర మరింత పెద్ద ఎత్తున కొనసాగే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు.

## రైతులందరూ నమోదు చేసుకోవాలి!

**పద్మక్రాంతి, మే 4(యాచారం)**

యాచారం మండల పరిధిలోని రైతులందరూ రైతు నమోదు కార్యక్రమం మే 5 నుంచి ప్రారంభమవుతుంది .ప్రతి రైతు కేంద్ర ప్రభుత్వం ఆధారిత పథకాల లబ్దికోసం తన యొక్క పట్టా పాస్ పుస్తకము,ఆధార్ కార్డు,ఆధార్ కార్డుకు లింకు ఉన్నటువంటి ఫోన్ తో వచ్చి, మీసేవ ద్వారా గాని లేదా వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి వద్ద గాని రైతు నమోదు కార్యక్రమంను రైతులందరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వ్యవసాయ అధికారి రవి నందన్ కోరారు.

## జర్నలిస్టుల ఆరోగ్య పథకం పై త్వరలో నిర్ణయం

- టీయూడబ్ల్యూజే వినతికి స్పందించిన మంత్రి




**పద్మక్రాంతి, మే 4, ( సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ):**

జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్ని పునరుద్ధరించాలని కోరుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను తెలంగాణ స్టేట్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టు (టీయుడబ్ల్యూజే - ఐ జేయు) సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం వినతి పత్రం సమర్పించారు. జిల్లా సంఘం అధ్యక్షుడు బండారు యాదగిరి, ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్ ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు మంత్రిని కలిశారు. జర్నలిస్టుల ఆరోగ్య పథకం కొద్ది సంవత్సరాలుగా అమలు కావడంలేదని, అందువల్ల అనేకమంది జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు తీవ్ర నష్టం జరిగిందని వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో వారధిగా ఉన్న జర్నలిస్టులకు సరైన వైద్యం అందించాలని కోరారు. జర్నలిస్టుల్లో చాలా మంది పేద, మధ్య తరగతి వారే ఉన్నారని తెలిపారు. వైద్యం భారంగా మారిందని మంత్రి దృష్టికి తెచ్చారు. అన్ని ఆస్పత్రుల్లో ఆరోగ్య పథకం అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కేవలం నిమ్స్ ఆస్పత్రిలో మాత్రమే ఆరోగ్య పథకాన్ని అమలు చేయడం వల్ల, సకాలంలో సరైన వైద్యం లభించడం లేదని పేర్కొన్నారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారు. పది పదిహేను రోజుల్లో హైదరాబాదులో ఒక సమావేశాన్ని నిర్వహిస్తామని, దానికి జర్నలిస్టు యూనియన్ నాయకులతో పాటు ఉద్యోగ సంఘాల నాయకులను కూడా పిలిచి చర్చిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నదని మంత్రి రాజ నర్సింహ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు పానుగంటి కృష్ణ, ఎన్ టీవీ శ్రీనివాస్, దయానందం, మేఘా రాజ్ నాయక్, అన్వర్, సిద్ధిక్, ఫోటో జర్నలిస్టులు ఆరిఫ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు మురళి యాదవ్ జన్మదిన వేడుకలు

- బోకే శాలువాతో సన్మానించిన
- బిఆర్ఎస్ పార్టీ నాయకుడు బాతుక దేవేందర్ యాదవ్



**కొత్తూరు, మే 4 ( పద్మక్రాంతి ప్రతినిధి ):**

ప్రజలు మెచ్చిన నాయకుడు యువతకు మార్గదర్శి బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు మురళి యాదవ్ జన్మదిన వేడుకలను హైదరాబాద్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు.అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ బోకే పూలమాల శాలువాతో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు మురళి యాదవ్ ను సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ.. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్తూ ప్రజల అభిమానాన్ని సంపాదిస్తూ చేరుగున్నారని మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ పీఎస్సీఎస్ చైర్మన్ మామిళ్ళ విట్టల్,కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్,బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పెంట నోళ్ళ యాదగిరి, మేకల రాఘవేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పనులను పరిశీలించిన శంకర్‌పల్లి మండలం కురుమ సంఘం అధ్యక్షుడు వెంకటేష్

**పద్మక్రాంతి, మే 04 (చేవెళ్ల- ప్రతినిధి):**



శంకర్‌పల్లి మండలం పరిధిలోని కొండకల్ గ్రామంలో నూతనంగా బీరప్ప ఆలయాన్ని నిర్మిస్తున్నారు. ఆదివారం ఆలయ నిర్మాణం కొరకు సంఘం ఆధ్వర్యంలో స్లాబు వేయడం జరిగింది. ఆలయ నిర్మాణ పనులను మండల కురుమ సంఘం అధ్యక్షులు బండమీది వెంకటేష్ పరిశీలించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167

పద్మక్రాంతి

తెలుగు దినపత్రిక

## ఎంపీ అరుణమ్మ జన్మదిన శుభాకాంక్షలు అమ్మ..


**శుభాకాంక్షలు తెలిపిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**

పద్మక్రాంతి, మే 4, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :



మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డీకే అరుణమ్మ జన్మదిన సందర్భంగా మహబూబ్ నగర్ లో వారి నివాసంలో గజమాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి వారితోపాటు బిజెపి సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, విజయ్ బాస్కర్, మోహన్ సింగ్, చేగు సుధాకర్, కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి, చౌదరి గూడ మండల అధ్యక్షులు, ఏదిర రాజు, కొత్తూరు మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు మిద్దె గణేష్,రంగన్న గౌడ్,వెంకటేష్,రాజు నాయక్,అనిల్ కుమార్ గౌడ్, శ్రీరామ్ రెడ్డి, ఆంజనేయులు,శ్రావణ్, రవి, నరేష్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి డా. లక్ష్మారెడ్డి.



పద్మక్రాంతి, మే 4, ఉమ్మడిమహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :

మిడ్జిల్ మండలంలో ఎంవీస్ గార్డెన్ లో దోనూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీశైలం, సభిత వివాహవేడుకల్లో మాజీ మంత్రి డా. లక్ష్మారెడ్డి పాల్గొని నూతనవధూవరులను ఆశీర్వదించారు.పెద్ద గుండ్లతాండలో జైపాల్, సంయుక్త వివాహానికి హాజరై నూతన వధూవరును ఆశీర్వదించారు,ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అభిమాన్యూ రెడ్డి, మిడ్జిల్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాండు యాదవ్, మాజీ ఎంపీపీ బరిగెల సుదర్శన్, బిఆర్ఎస్ జిల్లానాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ (యుజి) పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు.

**పరిశీలించిన జిల్లా ఎస్పీ. డి జానకి, ఐపీఎస్.**



పద్మక్రాంతి, మే 4, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :

నీట్ (యూజీ) పరీక్షల సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణంలోని ఎంవీస్ డిగ్రీ కళాశాల, ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్త్ ఏర్పాట్లను జిల్లా పోలీసు అధికారి డి. జానకి, ఐపీఎస్ స్వయంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉండేందుకు ప్రత్యేక ట్రాఫిక్ సిబ్బందిని నియమించామని చెప్పారు. కేంద్రాల వద్ద శాంతి భద్రతలు కాపాడేందుకు అవసరమైన పోలీస్ సిబ్బందిని మోహరించామని వెల్లడించారు. విద్యార్థులు నిర్భయంగా పరీక్షలకు హాజరయ్యేలా పోలీస్ శాఖ అన్ని చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు.

## అన్న పై అభిమానం..

## వృద్ధులకు అన్నదానం

- **బీఆర్ఎస్ యువ నాయకుడు వై. మురలీకృష్ణ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఎఫ్ సి ఎన్ ఫౌండేషన్ వృద్ధులకు అల్పాహారం ఏర్పాటుచేసిన అభిమానులు**



షాద్ నగర్, మే 4 ( పద్మక్రాంతి ప్రతినిధి):

బీఆర్ఎస్ యువ నాయకుడు వై. మురలీకృష్ణ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన అభిమానులు ఆదివారం ఎఫ్సిఎల్ ఫౌండేషన్ వృద్ధులకు అల్పాహారాన్ని అందించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. షాద్ నగర్ నియోజకవర్గ రాజకీయాలలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకోవడంతోపాటు, వేలాదిమంది సామాన్య ప్రజలకు తన వంతుగా సహాయ సహకారాలు అందించారని ఈ సందర్భంగా పలువురు యువకులు కొనియాడారు. అనేక తరం యువతకు ఆయన పనితీరు, వ్యవహార శైలి ఆదర్శనీయమని చెప్పారు. మా అన్న మురలీకృష్ణ యాదవ్ జన్మదినం జరుపుకోవడం సంతోషంగా భావిస్తున్నామని పేర్కొన్నారు.

## కెనాల్ లో అక్రమంగా

# ఎర్రమట్టి తవ్వకాలు.

**కొత్తూరు శివారులోని కెనాల్ మట్టిని తరలిస్తున్న అక్రమ మైనింగ్ దందా.**
**పట్టించుకోని మైనింగ్, రెవిన్యూ, పోలీస్ అధికారులు.**
**ఒక్కో టిప్పర్ 6 వేల నుంచి 8 వేల వరకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్న వైనం.**
**ఆమ్యమ్యాలకు అలవాటు పడిన అధికారులు.**



పద్మక్రాంతి, మే 4, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :

రెవిన్యూ, పోలీస్ అధికారుల అండదండలతో ప్రభుత్వ కెనాల్ పక్కన ఉన్న ఎర్రమట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. అధికారుల అండదండలతో అక్రమ మైనింగ్ వ్యాపారుల ఎర్రమట్టి తవ్వకాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా విరజిల్లుతున్నాయి. అమ్యమ్యాలకు అలవాటు పడిన అధికారుల అండదండలతో అక్రమ మైనింగ్ వ్యాపారులు తమను ఎవరు ఏం చేస్తారని రోజు రోజుకు మరింతగా రెచ్చిపోతున్నారు. అక్రమంగా ఎర్రమట్టి తవ్వకాలను అడ్డుకుంటే ఎవరినైనా భౌతికంగా దాడులు సైతం చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ తతంగమంతా మిడ్జిల్ మండల పరిధిలోని కొత్తూరు రెవెన్యూ కెనాల్ పక్కన మట్టి జోరుగా ఎర్రమట్టి తవ్వకాలు కొనసాగుతున్నాయి. వాల్టా చట్టాన్ని కాపాడాల్సిన అధికారులు లంచాలకు అలవాటు పడి ఒక చట్టం ఉందని అధికారులు మర్చిపోయినట్లున్నారు. అక్రమ ఎర్రమట్టి తవ్వకాలను అడ్డుకోవలసిన రెవెన్యూ శాఖ, పోలీసు యంత్రాంగం మైనింగ్ వ్యాపారులకు అమ్ముడుపోయారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రెవెన్యూ శాఖాధికారులు, పోలీస్ శాఖ అధికారుల అండదండలతో ప్రభుత్వ భూములను కాపాడవలసిన వారు లేకపోవడంతో కెనాల్ మట్టిని పట్టా భూముల్లో ఎర్ర మట్టి తవ్వకాలు యతేచ్ఛగా కొనసాగుతున్నయని స్థానికులు అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో ప్రధానంగా మైనింగ్ అధికారులు అమ్ముడుపోయినట్లున్నారని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ మూడు శాఖల అధికారులే రాబందులై బక్షిస్తున్నారని, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని స్థానికులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసిన కనీసం అధికారులు కన్నెత్తి చూడని పరిస్థితి నెలకొందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇదంతా అధికారుల కనుసన్నలోనే నడుస్తుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అక్రమ దందాలతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న మైనింగ్ వ్యాపారులు లక్షల్లో ఆదాయం గడిస్తున్నారు. మిడ్జిల్ మండలంలో మట్టి సిండికేట్ మాఫియా అరాచకాలకు.. అడ్డూ అదుపూ లేకుండా పోతోందని, మైనింగ్ వ్యాపారాలు విచ్చలవిడిగా చెలరేగిపోతోందని స్థానికులు మండిపడుతున్నారు. కేజీఎఫ్ సిరీస్ సినిమాల్లో విలన్ పాత్రధారి గరుడ అకృత్యాలు చూస్తే ఎవరికైనా ఒళ్లు గగుర్పాటు తప్పదు. ఈ విధంగానే మిడ్జిల్ మండలంలో మాట్టిమాఫియా అంతకుమించిన అరాచకాలకు పాల్పడుతోంది. మండలంలో కేజీఎఫ్ చిత్రంలో లాగా తాళపల్లిలో గరుడ పాత్ర పరిస్థితులు తలపిస్తున్నాయి. ఎక్కడైనా పట్టా భూములు కన్పిస్తే చాలు. రాబందుల్లా వాలిపోతున్నారు.

కొందరు మట్టిమాయగాలు ప్రశ్నించిన వారిపై బెదిరింపులకు దిగుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఎర్రమట్టిని యథేచ్ఛగా తవ్వేస్తూ.. టిప్పర్లల్లో తరలించుకుపోతున్నారు. ఈ మట్టిని కొల్లగొట్టి రహదారుల నిర్మాణానికి, స్థిరాస్తి వెంచర్లలోని స్థలాల చదునుకు, ఇటుక బట్టీలకు అమ్మేస్తూ భారీగా ధనార్జన చేస్తున్నారు. కొందరైతే నిత్యం లక్షల రూపాయలు జేబుల్లో వేసుకుంటున్నారు. స్థానికంగా ఎర్రమట్టి అక్రమ తవ్వకాల గురించి అంత ఘంటాపథంగా ప్రజలు అయ్యో, మొర్రో అంటూ ప్రజలు కోడై కూస్తున్న,



స్థానిక రెవెన్యూ, ఎస్ వోటి పోలీస్ అధికారులు మాత్రం అసలు మట్టి, ఇసుక మాఫియా ఊసే వినపడలేదు అన్నట్టు వ్యవహారిస్తున్నారు. మిడ్జిల్ రెవెన్యూ పరిధిలోని కొత్తూరు ప్రాంతాలలోని ఎర్రటి నేలల్లో అక్రమ మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి.

అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకోవాల్సిన అధికారులు ముడుపులు తీసుకుని సైలెంట్గా ఉంటున్నారనె ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోలీస్ స్టేషన్లు, రెవెన్యూ కార్యాలయాల ముందు నుంచే మట్టితో టిప్పర్లు తిరుగుతున్నా..వారికి మామూళ్ళు అందుతున్నాయి కాబట్టే ఏమీ తెలియదన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ మట్టి మాఫీయా పై నిఘా వ్యవస్థలు అన్నీ తెలిసినా ఏమీ ఎరగనట్లు వ్యవహరిస్తున్నాయి. ఈ మట్టి తవ్వకాలపై, మట్టిమాఫియా ఇచ్చే మామూళ్లకు అలవాటు పడిన కొందరు అధికారులు.. అడ్డుకోకుండా వదిలేస్తున్నారని, బడా నాయకుల నుంచి స్థానిక అధికారుల వరకు కొందరు ఇసుక అక్రమ దందాలో దోచుకో, పంచుకో, తినుకో అనే విధానాన్ని పక్కాగా అమలు చేస్తున్నారని అధికార యంత్రాంగం వ్యవహరిస్తున్న తీరుపై గ్రామాల ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు. పెద్ద ఎత్తున మట్టి దోపిడీ జరుగుతుంటే, గనులు, రెవెన్యూ శాఖలో ఎవరూ తీవ్రంగా పరిగణించి, సమీక్షించిన దాఖలా లేదు. అక్రమ తవ్వకాలపై మీడియా కథనాలు, సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతున్న మట్టి మాయగాళ్ల ముడుపులకు అలవాటు పడిన కొందరు అధికారులు కొట్టిపారేస్తున్నారు. ఆరు టైర్లున్న టిప్పర్లో 12 ఘనపు మీటర్ల మట్టి పడుతుంది. ఒక్కో టిప్పర్ మట్టిని రవాణా ఛార్జీలతో కలిపి వినియోగదారులకు దూరాన్ని, నాణ్యతను బట్టి 6 వేల నుండి 8 వేల రూపాయల వరకు విక్రయిస్తున్నారు.

**పట్టా భూమిలో తవ్వాలన్న ప్రభుత్వం అనుమతి పొందాలి.**

పట్టాభూమిలో తవ్వాలంటే తాత్కాలిక అనుమతి కోరుతూ గనులశాఖ ఉపసంచాలకునికి స్వయంగా రైతు దరఖాస్తు చేసుకోవాలి. దీనిపై తహసీల్దారు కార్యాలయంలో నిరభ్యంతర పత్రమిస్తే.. అది మళ్లీ గనులశాఖ డీడీకి వస్తుంది. ఆ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, మట్టి తవ్వేందుకు భూమి అనుకూలమని భావిస్తే 90 రోజుల కాలానికి తాత్కాలిక పర్మిట్లు జారీ చేస్తారు. ఒక్కో ఘనపు మీటర్ మట్టికి 45 రూపాయల సీనరేజ్, 45 రూపాయల కన్సిడరేషన్ ఫీజు, సీనరేజ్పై 30 శాతం జిల్లా ఖనిజ నిధికి, ఖనిజాన్వేషణ ట్రస్టుకు 2 శాతం, ఆదాయ పన్ను 2 శాతం కలిపి ప్రభుత్వానికి 104 రూపాయల చొప్పున చెల్లించాలి. పట్టా భూమిలో 6మీటర్ల లోతు వరకే తవ్వాలి. ఆ మట్టిని పొలాల చదునుకు మాత్రమే వాడాలి. ప్రభుత్వ అవసరాలకు ప్రభుత్వ లేదా పట్టాభూమిలో మట్టి తవ్వాలన్నా అనుమతి 90 రోజులకే ఉంటుంది. మట్టి వ్యాపారానికైతే ఐదేళ్ల కాలానికి ఈ–వేలంలో పాల్గొని లీజుకు తీసుకోవాలి. ఏ అనుమతులు లేకుండా కానీ చాలాచోట్ల నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ప్రభుత్వ భూముల్లో మట్టి తవ్వకాలు జరుపుతూ దోపిడీకి పాల్పడుతున్నారు.

**తోడేస్తున్న ఇసుక మాఫియా**

ఇసుక వనరులపై పడ్డ మాఫియా.. వాగులోని తరాతరాల ఇసుక సంపదను దోచుకుంటున్నారు. ప్రశ్నించిన వారిపై బెదిరింపులకు దిగుతున్నారు ఇసుక బకాసురులు. వాగే ఆధారం.. అడుగంటుతున్న భూగర్భ జలాలు. చుట్టుముట్టు ఉన్న గ్రామాలకు తాగునీరు, సాగునీరు ఈ వాగే ఆధారం. ఇసుక తవ్వకాలతో భూగర్భ జలాలు అడుగంటిపోయి, చుట్టముట్టు గ్రామాల పంట పొలాలకు తీవ్ర నీటి నష్టం వాటిల్లె ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నదిలో సుమారు 10నుంచి 20 అడుగుల లోతు వరకు మట్టిని తవ్వేసి.. ఇసుక తీసేస్తున్నారు. దీనిపై గతంలో, ప్రస్తుతం ఎన్నిమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు చెబుతున్నారు. కలెక్టర్ సకాలంలో స్పందించి ఇసుక తవ్వకాలు జరగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు. ఈ అక్రమ ఇసుక మాఫియా వెనుక ఎవరి హస్తం ఉందనేది క్షేత్రస్థాయిలో దర్యాప్తు చేసి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈసి లో ఇసుక అక్రమ తవ్వకాలపై దృష్టి పెట్టాలని పరిశీలకులు సూచిస్తున్నారు. ఇసుక అక్రమ తవ్వకాలు ఇలాగే కొనసాగితే వర్షాకాలంలో ఈసి వాగులో వరదలు వచ్చినప్పుడు, పక్కనున్న పంట పొలాలు కోతకు గురవుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ అధికారుల ఉదాసీనత, కొన్నిచోట్ల ప్రత్యక్ష, పరోక్ష ప్రోత్సాహంతో అక్రమార్కులు చెలరేగిపోతున్నారనె ఆరోపణలు కూడా ఉన్నాయి. మిడ్జిల్ మండలం ఇండస్ట్రియల్ ఏరియా కావటంతో, మిడ్జిల్, వాడియాల, బోయిన్ పల్లి, గ్రామాలలో భవన నిర్మాణాలకు, వెంచర్లలో రోడ్లకు, పెద్ద మొత్తంలో తీసుకొని విక్రయిస్తూ..లక్షల రూపాయలు జేబుల్లో వేసుకుంటున్నారు ఇసుక దోపిడి దారులు. ఇసుకను భవన నిర్మాణానికి, స్థిరాస్తి వెంచర్లలోని భవన నిర్మాణాలకు, ఇటుక బట్టీలకు అమ్మేస్తూ భారీగా ధనార్జన చేస్తున్నారు. స్థానిక రాజకీయ నేతల అనుయాయులకు ప్రాంతాల వారీగా పంచిపెట్టారనె ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం చేష్టలుడిగి చూడకుండా.. ఎర్రమట్టి, ఇసుక దందాకు అడ్డుకట్ట వేసి, ప్రకృతి సంపదను కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే మన్నించి అక్రమంగా ఎర్రమట్టి తవ్వకాలు పాల్పడుతున్న వ్యాపారులకు అడ్డుకట్ట వేసి వారిని కఠినంగా శిక్షించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**అన్నదాతలకు అవగాహన కార్యక్రమం**

పద్మక్రాంతి, మే 04 (చేవెళ్ల- ప్రతినిధి):

ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు నూతన వ్యవసాయ సాంకేతికతను అందించాలనే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా మే 5 నుండి జూన్ 13 వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయాధికారి ఎస్. శంకర్ లాల్ తెలిపారు. ఈ క్రమంలో బాగంగా చేవెళ్ళ మండలంలో వానాకాలం ప్రారంభంలోనే రైతులకు వ్యవసాయ మరియు అనుబంధ రంగాలలో వస్తున్న నూతన సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించబడుతుంది. ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా రైతులు యూరియా వాడకం తగ్గించడం,అధిక రసాయన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాలు,నాణ్యమైన విత్తనాల ఎంపిక,విత్తనాలను విత్తే ముందు చికిత్స చేయడం,సాగునీటి సద్వినియోగం,భూగర్భ జలాల పరిరక్షణ,పంటల మార్పిడి,చెట్ల పెంపకం,పర్యావరణ పరిరక్షణ, జీవసారాన్ని పెంచి నేల ఆరోగ్యాన్ని పునరుద్ధరించటం,అన్నీ వ్యవసాయ ఇన్పుట్ల కొనుగోళ్లకు చెల్లించిన రసీదులను భద్రపరచుకోవడం,పోషకాలు శోషణను మెరుగుపర్చేందుకు జీవ ఎరువుల వినియోగం,పంట అవశేషాలను యాంత్రీకరణ ద్వారా నిర్వహించడంపై అవగాహన కలిగిస్తారు.

ఈ అవగాహన కార్యక్రమాలు కింద ఇచ్చిన తేదీలలో క్రింది గ్రామాల్లో నిర్వహించబడతాయి కనుక రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

చేవెళ్ల మండల పరిధిలోని ఈనెల 5వ తేదీ నుంచి జూన్ 13 వరకు అవగాహన కార్యక్రమాలు ఈ విధంగా ఉన్నాయి.మే 6: చన్వెల్లి,మే 8: గొల్లపల్లి,మే 8: కుమ్మెర,మే 16: ఈర్లపల్లి,మే 16: రావులపల్లి కుర్దు,మే 23: ఆలూరు,మే 26: అల్లవాడ,మే 27: గుండాల,మే 30: కౌకుంట్ల,జూన్ 3: కందవాడ,జూన్ 4: ముడిమ్యాల్,జూన్ 6: ఇబ్రహీం పల్లి,జూన్ 6: ఖానాపూర్,జూన్ 9: ఊరెళ్ళ,జూన్ 10: దేవుని ఎర్రవల్లి,జూన్ 16: పామెన,జూన్ 16: చేవెళ్లలో జరిగే ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ పరిశోధన ప్రధాన శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొంటారు. ఆయా గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొని నూతన వ్యవసాయ సాంకేతికతపై విస్తృత అవగాహన పొందాలని మండల వ్యవసాయాధికారి ఎస్. శంకర్ లాల్ సూచించారు.

## ఎల్ఆర్ఎస్ గడువు మరో నెల రోజులు పొడిగింపు.




వికారాబాద్, మే 4, (పద్మక్రాంతి):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీము (ఎల్ఆర్ఎస్) గడువు పెంపుపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎల్ఆర్ఎస్ ఫీజుపై ఇస్తున్న 25 శాతం రాయితీని మరో నెల రోజుల పాటు పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు పురపాలక శాఖ కార్యదర్శి టి.కె. శ్రీదేవి ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి నెల నుంచి అమల్లో ఉన్న ఎల్ఆర్ఎస్ గడువును ఇప్పటికే ఒకసారి పెంచారు. ఏప్రిల్ 30 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయించింది. ఆ గడువు పూర్తికావడంతో.. మళ్లీ మూడురోజులు అదనంగా పెంచిన ప్రభుత్వం.. ప్రస్తుతం నెల రోజులు ఎల్ఆర్ఎస్ రాయితీ గడువు పొడిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్)లో 20 లక్షల మంది ఫీజు చెల్లించాల్సిన దరఖాస్తుదారులు ఉన్నారు. వారిలో ఇప్పటి వరకు 6 లక్షల మంది మాత్రమే ఫీజు చెల్లించేందుకు ముందుకు రావడంతో పురపాలక శాఖ అధికారులు గడువును పెంచాలని కోరుతూ ప్రభుత్వానికి సూచనలు చేశారు. దీంతో ప్రభుత్వం ఈనెలాఖరు వరకు రాయితీ గడువు పెంచుతూ నిర్ణయించింది. ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన వారిలో 40శాతం మందికి అధికారులు ప్రొసీడింగ్స్ ఇచ్చారు. ఎల్ఆర్ఎస్ రాయితీపై ఇప్పటి వరకు ప్రభుత్వానికి సుమారు రూ. 1900 కోట్ల ఆదాయం వచ్చినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ నెలాఖరు వరకు రాయితీ గడువు పెంపుతో ప్రభుత్వానికి మరింత ఆదాయం చేకూరే అవకాశం ఉంది.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## కాగజనగర్ ఎక్స్ ప్రెస్ రైలును ఆసిఫాబాద్ రోడ్డు రైల్వే స్టేషన్లో హాల్టింగ్ ఇవ్వాలి.




రెబ్బెన,మే 5, (పద్మక్రాంతి):

ఆసిఫాబాద్ రోడ్ రైల్వే స్టేషన్లో కాగజనగర్ ఎక్స్ ప్రెస్ రైలుకు హాల్టింగ్ ఇవ్వాలని టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ మల్రాజు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గోలేటిలోని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయంలో ఆదివారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సోమవారం 363 నెంబర్ జాతీయ రహదారి మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ నుంచి కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బార్డర్ వరకు నిర్మాణం పూర్తి కావడంతో ప్రారంబోత్సవానికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి, కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు సీతక్క, పార్లమెంటు సభ్యులు గేడెం నగేష్, ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవ లక్ష్మీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం పేరిట రెబ్బెనలోని ఆసిఫాబాద్ రోడ్డు రైల్వే స్టేషన్లో తెలంగాణ రాష్ట్ర రాజధాని నుండి కాగజనగర్ కు వస్తున్న ఎక్స్ ప్రెస్ రైలును హాల్టింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సికింద్రాబాద్ నుండి బయలుదేరి ఆసిఫాబాద్ వచ్చేవాళ్లు, సింగరేణి ప్రాంతంలోని గోలేటి, రెబ్బెన మండల ప్రజలతోపాటు కొముురం భీం జిల్లా కేరిమేరి, వాంకిడి, నార్నూరు, ప్రజలందరూ కూడా ఇట్టి రైల్వే స్టేషన్ లోనే దిగుతారన్నారు. ప్రతిరోజు ఎంతోమంది ప్రయాణికులు ప్రయాణం చేస్తారు. ఈ ప్రాంతంలోని విద్యార్థులు వరంగల్ హైదరాబాదు నగరాలకు వెళతారని, ప్రతి వారం హైదరాబాదు నుండి ఉద్యోగులు కూడా రాకపోకలు సాగిస్తారన్నారు. ఈ కాగజ్నగర్ ఎక్స్ప్రెస్ రైలును ఆసిఫాబాద్ రోడ్డు పేరిట ఉన్న రెబ్బెన రైల్వే స్టేషన్ లో హాల్టింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో టీబీజీకేఎస్ ఏరియా కార్యదర్శి మారిన వెంకటేశ్వర్లు ఏరియా కమిటీ నాయకులు కాయిత స్వామి పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్య దోపిడిని అరికట్టాలి

- ప్రైవేట్ పాఠశాలలకు డిఇఓ అండదండలు..?
- ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల్ అధ్యక్షుడు ఎండి.సమీర్
- ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల్ కార్యదర్శి గోటూరి చరణ్ గౌడ్





పద్మక్రాంతి, మే 04 (చేవెళ్ల- ప్రతినిధి):

ప్రైవేట్ విద్య దోపిడిని అరికట్టాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల్ అధ్యక్షుడు ఎండి.సమీర్,ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల్ కార్యదర్శి గోటూరి చరణ్ గౌడ్ డిమాండ్ చేశా-రు.ఆదివారం చేవెళ్ల,మొయినాబాద్ మున్సిపల్ పరిధిలో వారు వేర్వేరుగా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చేవెళ్ల, మొయినాబాద్ లో ప్రైవేట్ ఫీజుల దందా జరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. విద్యాశాఖ అధికారులు పూర్తిగా ప్రైవేటు విద్యా సంస్థలకు అమ్ముడుపోయారని,
అందులో భాగంగానే వచ్చే విద్యాసంవత్సరా నికి ఈ విద్యా సంవత్సరం ప్రారంభోత్సవం కాకముందే అడ్మిషన్లు చేర-ృకుంటున్నారని తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి ఫీజు వసూలు చేస్తున్నారన్నారు. అలాంటి విద్యా సంస్థలపై విద్యాశాఖ అధికారులు జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో గుర్తింపు లేని విద్యా సంస్థల, వచ్చే విద్యా సంవత్సరానికి ముందుగానే అడ్మిషన్లు చేసుకుంటున్న విద్యాసంస్థల ముందు ఎస్ఎఫ్ఐ ఆందోళన నిర్వహిస్తుందని వారు హెచ్చరించారు.



### ఎంపీ అరుణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి.

పద్మక్రాంతి, మే 4, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని బీజేపి జిల్లా కార్యాలయంలో మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో ఎంపీ అరుణకు రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి పుష్పగుచ్చం అందజేసి జన్మదినం శుభాకాంక్షలు తెలిపారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు, వివిధ మండల బిజెపినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ అనుమతులను రద్దు చేయాలని ధర్నా.



పద్మక్రాంతి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్:

మిడ్జిల్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో 7వ రోజు ఇసుక అక్రమ అనువ-ంతులను రద్దు చేయాలని నిరసనగా రైతులుకు ఉర్కొండ మండలం బీజేపీ అధ్యక్షులు రాజేందర్ గౌడ్, మండల నాయకులు సంఘీభావం తెలిపారు. వారికి కొత్తపల్లి గ్రామ రైతుల పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు.

### ఎంపీ అరుణ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి.

పద్మక్రాంతి, మే 4, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :



నారాయణపేట జిల్లాలోని శిశుమందిర్ మందిర్ ఆవరణలో జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన డీకే అరుణమ్మ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి, అనంతరం రక్తదాన శిభిరంలో రక్తదానం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పెద్ద-ఎత్తున బీజేపీ కార్యకర్తలు, మండల అధ్యక్షులు, జిల్లా, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల పర్యవేక్షణకు గ్రామస్థాయిలో కమిటీలు.

- ప్రతి నెలా మొదటి వారంలో తనిఖీలు
- ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం.

హైదరాబాద్, (పద్మక్రాంతి ప్రతినిధి):



ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) అమలులో పారదర్శకత కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్త నిఘా వ్యవస్థను ప్రవేశపెట్టబోతున్నది. గ్రామస్థాయి-ంలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తోంది. ఉపాధి పథకాన్ని మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించేందుకు ఈ నిఘా కమిటీల ఏర్పాటు చేస్తోంది. కొత్త వ్యవస్థతో ఉపాధి హామీ పథకం బలోపేతం కావడంతోపాటు డిజిటల్ ట్రాకింగ్, రియల్ టైమ్ రిపోర్టింగ్ ద్వారా అక్రమాలను అరికట్టడం, గోస్ట్ వర్కర్లు (షాడో కూలీలు), నిధుల దుర్వినియోగానికి చెక్ పెట్టవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటివరకు రాష్ట్రస్థాయిలోనే నిఘా కమిటీలు ఉండగా.. తొలిసారిగా గ్రామస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేసింది. ఒక్కో గ్రామస్థాయి కమిటీలో ఐదుగురు చొప్పున ప్రభుత్వ సిబ్బంది మెంబర్లుగా ఉంటారు. ఇతర గ్రామాల్లో వారిని మెంబర్లుగా నియమంచనున్నారు. ఈ కమిటీలు పనుల తీరు, కూలీల హాజరు, వారికి చెల్లింపులు తదితర వాటిపై పర్యవేక్షిస్తారు. అంతేకాకుండా, ఉపాధి హామీలో సోషల్ ఆడిట్ తనిఖీల ప్రక్రియపై ఫోకస్ పెట్టిన ప్రభుత్వం.. ఇక ప్రతి నెలా మొదటి వారంలో తనిఖీలు చేపట్టనున్నది. పనుల జాబితాను జిల్లా కేంద్రాల్లోని సోషల్ ఆడిట్ కమిటీలకు ఉపాధిహామీ సిబ్బంది సమర్పించాలి. పనుల వివరాలు, పనులు ఎలా జరుగుతున్నాయి. నిధుల వివరాలు అందులో ఉండేలా జడ్పీ సీఈవోలు, డీఆర్డీవోలు, పీఆర్ ఇంజినీరింగ్ అధికారులు దీనిపై దృష్టిసారించాల్సి ఉంటుంది. సోషల్ ఆడిట్లో గుర్తించిన అక్రమాలకు బాధ్యులైన వారి నుంచి నిధులు రికవరీ చేయడం, లేదా అక్రమాల తీవ్రతను బట్టి చర్యలు తీసుకోనున్నది.

# సేవకు నిదర్శనం "తన్నీరు". ఆయన బాటలో "గడీల"..!







### ప్రమాద బాధితులను ఆదుకున్న తీరు బలా.

పటాన్చెరు, మే 04 పద్మ క్రాంతి.

ఉద్యమ నాయకుడాయన. సిద్దిపేట నియోజకవర్గం నుంచి ఓటమెరుగని నేత. "తన్నీరు" అంటేనే సిద్దిపేటలోనే కాకుండా ఎక్కడ ఎవరికి కష్టం వచ్చినా వారి కళ్ళల్లో నుండి కంటనీరు రాకుండా చూసే మృదు స్వభావి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో తప్పని పరిస్థితుల్లో అధికారులపై ఆ నేత ఆగ్రహం వ్యక్తం చేసిన తీరు, ఈ మధ్య అసెంబ్లీలో ప్రతిపక్ష హెూదాలో ఉంటూ, ప్రస్తుత ప్రభుత్వ పనితీరును ఎండ కట్టే తీరులో ఆయనకు సాటి లేరు అనేది జగమెరిగిన సత్యం. ఇక ఆదివారం నాడు ఆయన సొంత పనులు నిమిత్తం సంగారెడ్డి జిల్లా పటాన్చెరు బిఆర్ఎస్ నాయకుడు గడీల శ్రీకాంత్ గౌడ్ తో ఆయన ప్రయాణిస్తున్న సమయంలో సంగారెడ్డి జిల్లా పెద్దాపూర్ సమీపంలోని జాతీయ రహదారిపై కట్టెల లోడ్డుతో వెళ్తున్న ఓ లారీ అదుపుతప్పి బోల్తాపడడంతో ఆ పక్కనే ఉన్న రెండు కార్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. కాగా ప్రమాదానికి గురైన కార్లలో మనుషులు ఉన్నారు. అయితే అదే సమ-యంలో "తన్నీరు", "గడీల"శ్రీకాంత్ గౌడ్ వాహనం అదే దారిలో వెళ్తున్న క్రమంలో ఈ ప్రమాదాన్ని గమనించి ఈ ఇద్దరు నాయకులు వారి సొంత పనిని సైతం వాయిదా వేసుకుని అక్కడ తమ వాహనాన్ని ఆపి క్షతగాత్రులను ప్రమాదానికి గురైన కార్లలో నుంచి బయటకు తీసి వీరి వాహనంలో సమీప ఆసుపత్రికి పంపించి వీరి గొప్ప మనస్తత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా క్షతగాత్రుల కుటుంబ సభ్యులకు ప్రమాదానికి గురైన వారికి ఎలాంటి ఇబ్బంది జరగదు అంటూ వారి బంధువులకు వెన్నుతడుతూ ఆందోళనకు గురి కావద్దంటూ వారిని ప్రోత్సహించారు.

## అక్రమ ఇసుక నిలిపివేతకు బిఆర్ఎస్ పార్టీ మద్దతు.

పద్మక్రాంతి, మే 4, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :



మిడ్జిల్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో అనుమతుల పేరుతో ఇసుక తరలించేందుకు ఇసుక మాఫియా చేస్తున్న ప్రయత్నాలకు నిరసనగా చేపడుతున్న దీక్షకు బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ తరపున బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బేవిని పాండు మద్దతు తెలిపారు. ఈ దీక్షకు మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఆ దీక్షకు సంఘీభావంగా మద్దతు తెలుపాలని అయన కోరారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

- అన్నదాతలకు అవగాహన కార్యక్రమం
- మొయినాబాద్ మండల వ్యవసాయాధికారి పి. అనురాధ

పద్మక్రాంతి, మే 04 (చేవెళ్ల- ప్రతినిధి):

ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు నూతన వ్యవసాయ సాంకేతికతను అందించాలనే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా మే 5 నుండి జూన్ 13 వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మొయినాబాద్ మండల వ్యవసాయాధికారి పి. అనురాధ తెలిపారు. ఈ క్రమంలో మొయినాబాద్ మండలంలో వానాకాలం ప్రారంభంలోనే రైతులకు వ్యవసాయ మరియు అనుబంధ రంగాలలో వస్తున్న నూతన సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించబడుతుందని ఆమె తెలిపారు. ప్రత్యేక అవగాహన కార్యక్రమాల ద్వారా రైతులకు వ్యవసాయంలో యూరియా వాడకం తగ్గించడం,అధిక రసాయన ఎర-ువుల వాడకం వల్ల కలిగే నష్టాలు,నాణ్యమైన విత్తనాల ఎంపిక,విత్తనాలను విత్తే ముందు చికిత్స చేయడం,సాగునీటి సద్వినియోగం,భూగర్భ జలాల పరిరక్షణ,పంటల మార్పిడి,చెట్ల పెంపకం,పర్యావరణ పరిరక్షణ,జీవసారాన్ని పెంచి నేల ఆరోగ్యాన్ని పునరుద్ధరించటం,అన్నీ వ్యవసాయ ఇన్పుట్ల కొనుగోళ్లకు చెల్లించిన రసీదులను భద్రపరచుకోవడం,పోషకాలు శోషణను మె-రుగుపర్చేందుకు జీవ ఎరువుల వినియోగం,పంట అవశేషాలను యాంత్రీకరణ ద్వారా నిర్వహించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమాలు కింద ఇచ్చిన తేదీలలో క్రింది గ్రామాల్లో నిర్వహించబడతాయని ఆమె తెలిపారు. ఈనెల మే 5: పెద్దమంగళారం,మే 6: కనకమామిడి,మే 7: నక్కలపల్లి,మే 13: తోల్కట్ట,మే 14: చిన్నమంగళారం,మే 15: చిలుకూర్,మే 16: సూరంగల్,మే 19: కేతిరెడ్డిపల్లె,మే 20: నాగిరెడ్డిగూడ,మే 21: అజీజ్నగర్,మే 24: చందానగర్,మే 26: మోతుకుపల్లె,మే 27: చిన్నశాపూర్,మే 28: ఎంకేపల్లె,మే 31: వెంకటాపూర్,జూన్ 2: రెడ్డిపల్లె,జూన్ 4: బాకారం,జూన్ 6: శ్రీరామ్నగర్,జూన్ 10: అమ్డాపూర్,జూన్ 11: మూర్తుజాగూడ,జూన్ 13: సజ్జన్పల్లిలో నిర్వహించనున్నట్లు పి అనురాధ తెలియజేశారు.
ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ పరిశోధన ప్రధాన శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొంటారని తెలిపారు. ఆయా గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొని నూతన వ్యవసాయ సాంకేతికతపై విస్తృత అవగాహన పొందాలని మండల వ్యవసాయాధికారి పి. అనురాధ రైతులకు సూచించారు.

## వివాహ వార్షికోత్సవంలో ఎంజేర్ యువసేన సందీప్ కుమార్.

పద్మక్రాంతి, మే 4, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/మిడ్జిల్ :



ఉర్కొండ మండల కేంద్రంలో ముచ్చర్ల జనార్దన్ రెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవం జరుపుకుంటున్న ముచ్చర్ల ప్రశాంతి, జనార్దన్ రెడ్డి దంపతులకు ఎంజేర్ యువసేన సందీప్ కుమార్ పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని, ఎల్లవేళల తోడై మీ దాంపత్య జీవితానికీ నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో అత్యున్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు